# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 7వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ........................................ సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ...................... ..................

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

I. 'పిల్లలకో ఉత్తరం' పాఠంలోని మొదటి 3 పేరాలు వినిపించి, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి.

1. ఈ ఉత్తరం ఎవరు ? ఎప్పుడు ? ఎవరికి రాశారు ?
2. నెహ్రూ తనకు ఏవంటే ఇష్టమని చెప్పాడు ?
3. పిల్లల పట్ల పెద్దలకు, ఎలాంటి అలవాటు ఉంటుందని నెహ్రూ చెప్పారు?
4. లేఖలను ఏ యే సందర్భాలలో రాస్తారో చెప్పండి?

II. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

అ. కింది పద్యాన్ని చదివి, భావాన్ని రాయండి.

మొదలఁ జూచినఁగడు గొప్ప పిదపఁగుఱుచ
యాది గొంచెము తర్వాత నధికమగుచుఁ
దనరు, దిన పూర్వ, పర భాగ జనిత మైన
ఛాయ పోలికఁ గుజన సజ్జనుల మైత్రి

ఆ. కింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కవి సింహం, అభ్యుదయ కవితా చక్రవర్తిగా బిరుదులు పొందిన దాశరథి కృషమాచార్యులు గారు 1925 సంవత్సరంలో వరంగల్ జిల్లాలోని చిన్న గూడూరు గ్రామంలో జన్మించారు. వీరు దాశరథి అనే కలంపేరుతో అగ్నిధార, పునర్నవం, రుద్రవీణ, అమృతాభిషేకం, మహాంధ్రోదయం, ఆలోచనాలోచనాలు, గాలిబ్ గీతాలు

మొదలైన రచనలెన్నో చేశారు. 1967 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1974 కేంద్ర సాహిత్య అకాడమి అవార్డులు పొందారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా పని చేశారు. 1987 సంవత్సరంలో మరణించారు.

**ప్రశ్నలు:**

1. కృష్ణమాచార్యులు గారు ఎప్పుడు ? ఎక్కడ జన్మించారు?
2. కృష్ణమాచార్యులు గారి రచనలు ఏవి?
3. మీకు తెలిసిన కవుల పేర్లు రాయండి?
4. మీకు తెలిసిన ఏవైనా మూడు గ్రంథాల పేర్లు రాయండి?

**(ఇ) కింది పేరాను చదివి, 4 ప్రశ్నలు తయారు చేయండి.**

చిత్రలేఖనం, సంగీతం, శిల్పం, నృత్యం, కవిత్వం వంటివి లలితకళలు. భావం మనస్సుకు హత్తుకునే రకంగా బొమ్మను గీయడం చిత్రలేఖనం. వీనుల విందుగా ఉండే గానకళ సంగీతం. మనలను కదలకుండా అనేక భావాలను మనసుకు అందించే కళ శిల్పకళ. రాగ, తాళ, లయలకు తగిన విధంగా అభినయం చేయడం నృత్యకళ. ఒక భావాన్ని సూటిగా చెప్పకుండా మాటల వెనుక మరుగ పరచి మనుసుకు ఉల్లాసం కలిగించే విధంగా పదాలను కూర్చి చెప్పేది కవిత్వం.

## III. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**(అ) కింది లఘు ప్రశ్నలలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి.**

1. మహాత్ములకు సహజ గుణాలు ఏవి?
2. సముద్రం, ఆకాశం గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి?
3. యుద్ధాలు ఎందుకు చేస్తారు? వాటి వల్ల లాభమా? నష్టమా? ఎందువల్ల?
4. కవికి, చిత్రకారుడికి ఉండే పోలికలు, బేధాలు ఏమిటి?
5. మీకు తెలిసిన మూడు సామెతలు రాసి వాటి అర్థాలు తెలపండి.?

**(ఆ) కింది వ్యాస రూప ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి.**

6. తెలుగు భాష గొప్పతనాన్ని గురించి రాయండి?
7. అతిథి మర్యాద కథను మీ సొంతమాటల్లో రాయండి?
8. ఆచార్య వినోబా బావే గురించి పది వాక్యాలు రాయండి?

## IV. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

### (అ) కింది పదాలకు అర్థాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.

1. అంభోది : ..........................
2. కలిమి : ..........................
3. మార్గం : ..........................
4. సంగతి : ..........................

### (ఆ)కింది వాక్యాలలో గీత గీచిన పదాలకు అదే అర్థం వచ్చే రెండు పదాలను రాయండి.

1. **దేవాలయంలో** దేవుడి విగ్రహాలు ఉంటాయి.
2. సర్వేంద్రియాణాం **నయనం** ప్రధానం
3. **చెట్లు** వల్ల వర్షాలు కురుస్తాయి
4. **ధరణిలో** రక రకాల ఖనిజాలు ఉంటాయి.

### (ఇ) కింది వాక్యాలలో గీత గీచిన పదాలకు వికృతి / ప్రకృతులు రాయండి.

1. కవితలు వింటే **హృదయం** ఉప్పొంగుతుంది
2. చదువు కోవడం వల్ల సమాజంలో **గౌరవం** లభిస్తుంది.
3. **పుస్తకం** మంచి మిత్రుని వంటివి
4. పేదాలకు సహాయం చేయడం **పున్నెం**

## V. కింది వాటిలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

1. జవహర్ లాల్ నెహ్రూ పిల్లలకు ఉత్తరం రాశారు కదా ! మీ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వర్ణిస్తూ మిత్రునికి లేఖ రాయండి.
2. మన మాతృభాష కన్న తల్లితో సమానం. దీన్ని సమర్థిస్తూ మీ అభిప్రాయాలను చెప్పండి.
3. శిల్పి గురించి ఆత్మకథ రాయండి.

   ఉదా.. నేనెవరో తెలుసా! నేనొక శిల్పిని, నేను రాళ్ళను చెక్కి...........................................................................................................

## VI. కింది ప్రశ్నలలో ఏదేని ఒకదానికి సమాధానం రాయండి.

1. ఆకలిగా ఉన్న వాళ్ళకు అన్నం పెట్టడం, అవసరానికి సహాయం చేయడం మంచి లక్షణాలు, మీకు తెలిసిన ఇలాంటి మంచి లక్షణాలు గల వారి గురించి తెలపండి?
2. మీకు తెలిసిన ఇతర భాషల సూక్తులను రాయండి వాటి గురించి వివరించండి?
3. మీ గ్రామం / ప్రాంతంలో ఎవరైన ఒక కళాకారుని గురించి వివరించండి?

## VII. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

### (అ) పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.

1. కవితలల్లిన :........................................
2. ఎవరికెంత :........................................
3. గురూపదేశం :........................................
4. నరేంద్రుడు :........................................

### (ఆ) కింది విభక్తులను అర్థవంతంగా జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. డు, ము, వు, లు | (   ) | (అ) | చతుర్థీ విభక్తి |
| 2. కొరకు, కై | (   ) | (ఆ) | పంచమీ విభక్తి |
| 3. వలన, కంటె, పట్టి | (   ) | (ఇ) | సప్తమీ విభక్తి |
| 4. అందున్, నన్ | (   ) | (ఈ) | ప్రథమా విభక్తి |

### (ఇ) కింది వాటికి సమాధానాలు రాయండి.

1. తల్లిదండ్రులు - విగ్రహ వాక్యాలు రాయండి.
2. దశావతారాలు - విగ్రహ వాక్యాలు రాయండి.
3. నాలుగు వేదాలు - సమాసం పేరు రాయండి.
4. ఎండా వానలు - సమాసం పేరు రాయండి.